# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 10, జూన్ 2023 | 8 పేజీలు


## ఆర్టీసీలో నూతన మార్పునకు శ్రీకారం



మాట్లాడుతున్న నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి

2 లో..

**- డీఎస్పీ జీవన్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* నిర్మల్ ఆర్టీసీ డిపోలో విలేజ్‌బస్ ఆఫీసర్ వినూత్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ పోలీసు డిఎస్‌పీ ఎల్.జీవన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామ గ్రామాన విలేజ్ పోలీసు ఆఫీసర్ లాగా విలేజ్ బస్ ఆఫీసర్‌ను నియమించడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు.

## సంక్షేమంలో తెలంగాణ దేశానికే....

వివరాలు 2 లో..

# ఆదర్శం



- ధరణి వద్దన్న వాళ్లని బంగాళాఖాతంలో కలపాలి
- వికలాంగుల పెన్షన్ వెయ్యి రూపాయలు పెంపు
- సింగరేణిని ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్న కేంద్రం
- తెలంగాణ అవతరణ తర్వాత అద్భుత ప్రగతి సాధిస్తున్న సింగరేణి
- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్



**జన సంద్రమైన నస్పూర్ పట్టణం**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరోనస్పూర్, ప్రభాతవార్త*

తన మూడు సంవత్సరాల కష్టంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేశానని, దీంతో రాష్ట్రంలో రైతుల కష్టా తీరాయని, దళారీ వ్యవస్థ కనుమరుగైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని అన్న వాళ్లనే బంగాళా ఖాతంలో కలపాలని ముఖ్య మంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మొదటగా నస్పూర్ పట్టణంలో నిర్మించిన బిఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభి ంచిన అనంతరం జిల్లా సమీకృత కార్యా లయాల భవనాన్ని ప్రారంభించి, సర్వమత పూజలు, ప్రార్థనలలో పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చాకే అందిన సంక్షేమ పథకాలు

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



వివరాలు 2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ పట్టణంలోని దివ్యాగార్డెన్‌లో శుక్రవారం రోజు సంక్షేమ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధి దారులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, దీనివల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తుందని అన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే.... కఠిన చర్యలు

**ఏడీఏ మనోహర్**
**విత్తనాల, ఎరువుల దుకాణాల తనిఖీ**



ఏడీఏ మనోహర్

2 లో..

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :* నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ మనోహర్ హెచ్చరించారు. మండలంలోని పలు విత్తన, ఎరువు దుకాణాలను తనిఖీ చేశారు. పలు కంపెనీ విత్తనాల నమూనా ప్యాకెట్లను సేకరించి మెలక శాతం తెలుసుకునేందుకు సీడ్ టెస్టింగ్ ల్యాబ్ హైదరాబాద్‌కి పంపించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఆర్టీసీలో నూతన మార్పునకు శ్రీకారం

## - డీఎస్పీ జీవన్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ ఆర్టీసీ డిపోలో విలేజ్‌బస్ ఆఫీసర్ వినూత్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ పోలీసు డిఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామ గ్రామాన విలేజ్ పోలీసు ఆఫీసర్ లాగా విలేజ్ బస్ ఆఫీసర్‌ను నియమించడం హర్షించ దగ్గ విషయమని ఆయన కొనియాడారు. గ్రామ సభల్లో పాల్గొని గ్రామస్థుల సూచనలు, సలహాలు తీసుకుని వారికి అనుకూలంగా సమస్యలు రాకుండా వారికి సేవలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆదిలాబాద్ రీజియన్‌లోనే మే నెలలో నిర్మల్ డిపో కోటి ఏడు లక్షల లాభాలు రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని,



అఆలగే తెలంగాణ రాష్ట్రంలోని నంబర్‌వన్ డిపోగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. డిపో మేనేజర్ సాయన్న మాట్లాడుతూ నిర్మల్ డిపో పరిధిలో ప్రస్తుతం 10 మంది విలేజ్‌బస్ ఆఫీసర్లను నియమించామని, అతి త్వరలో ప్రతీ గ్రామానికి ఆర్టీసీ విలేజ్ బస్ ఆఫీసర్‌నఉ నియమిస్తామని ఆయన పేర్కొన్నారు. వీరు నెలలో రెండుసార్లు వారి గ్రామాన్ని సందర్శించి ఆర్టీసీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తారని, పెళ్లిళ్లకు, శుభకార్యాలకు బస్సులు ఇవ్వడం వీరే చేసుకుంటారని ప్రయాణీకుల రద్దీని బట్టి బస్సులను నడపడం నెలవారీ రూట్ పాసులు, సీజన్ టికెట్లు విద్యార్థుల బస్‌పాస్‌లు ఇప్పించడంలో వీరు సహాయ పడతారని, విద్యా ర్థులకు ఆన్‌లైన్ ద్వారా ఏమైన సమస్య లుంటే వీరిని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. వీరిపేరు ఫోన్ నెంబర్ ప్రతీ గ్రామంలోని గ్రామ సచివాలయంలో నోటీసుబోర్డుపై వ్రాయిస్తామని వారిని సంప్రదించి ప్రజలు సూచనలు, సలహాలు విజ్ఞప్తులు తెలపాలని ఆయన పెట్టుకోనున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, విలేజ్‌బస్ ఆఫీసర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ వచ్చాకే అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాయి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముందు ఉన్న 19 గురుకులాలు నేడు 294 గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించడం జరిగిందన్నారు. విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి 1,81,880 పెరిగారని, గురుకులాలకు వసతి గృహాల విద్యార్థులకు ఒక రూపాయికే కిలో సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. మహాత్మాజ్యోతిబాపూలే విదేశీ విద్యనిధి ద్వారా ప్రతీ సంవత్సరం 300 మందికి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి 100116 రూపాయలను అమ్మాయిల వివాహానికి కానుకగా ఇవ్వడం, బీసీ కులాల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి హైదరాబాద్ మహానగరంలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఏర్పాటుచేయడం జరిగిందని, 17 కులాలను రాష్ట్ర బీసీ జాబితాలో చేర్చడంతోపాటు బీసీలలో



అత్యంత వెనుకబడిన కులాల కోసం ఎంబీసీ కార్పోరేషన్ ఏర్పాటుచేయడం , నాయి బ్రాహ్మణ, రజక, వృత్తిదారుల ఆదాయాన్ని పెంపొంది ంచడానికి ఉచితంగా 250 యూనిట్ల వరకు విద్యుత్‌ను దుకాణాలకు అందించడం, బీసీ రిజర్వేషన్లను పొడగించడం , నూతన బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేయడం, బీసీ, ఈబీసీల కొరకు ఇప్పటి వరకు 6,14,640 కుటుంబాలకు 5629.74 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. పోస్ట్‌మెట్రిక్, స్కాలర్‌షిప్స్ ఫీజురియంబర్స్‌మెంట్ పథకం కింద ఇప్పటి వరకు 13812601 మంది విద్యార్థులకు 11247.97 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి రూ.10,000 చొప్పున రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రమాదవశాత్తు రైతు చనిపోతే రైతుభీమా పథకం కింద కూడా వర్తిస్తుందని, అలాగేదళితబంధు పథకం ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. అనంతరం పలువురికి గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం మైనార్టీ గురుకుల కళాశాలలో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులు నిఖిత, తదితర విద్యార్థులకు మంత్రి సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అడిషినల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో స్రవంతి, సంక్షేమశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

### అన్నప్రాసన, బడిబాట, శ్రీమంతాలు తదితర కార్యక్రమాలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 3వ తేది నుండి 12వ తేది వరకు అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రసాన,అంగన్వాడీ బడిబాట,కిషోర బాలికలకు హెల్త్,న్యూట్రిషన్ పర్సనల్ హైజీన్,ఎడ్యుకేషన్,లోకల్ మిల్లెట్స్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా గర్భిణీలకు, శ్రీమంతాలు, హరితహారం, ప్లాంటేషన్, న్యూట్రిగార్డెన్, అన్నప్రాసన, అక్షర్యాభాసంపై అవగాహన కల్పించారు.శనివారం రాఘవపట్నం గ్రామంలో 4వ అంగన్వాడీ కేంద్రంలో బడిబాట 2 ప్లస్ పిల్లల సందర్శించి వారికి పూర్వ ప్రాథమిక విద్య అవగాహన కలిగించి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పులి జలజ,సింగిరెడ్డి రమ,అనుమండ్ల స్వప్న,వుటుకూరి రమాదేవి,అంగన్వాడీ ఆయ శోభ,ఆశవర్కర్లు రాధ,మల్లేశ్వరి,పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మనవరాలుతో కలిసి అమరుల స్థూపం సందర్శించిన ఎమ్మెల్యే

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలో అమరవీరుల స్థూపం పార్కును ఎమ్మెల్యే మనువరాలు ఆధ్య,నాయకులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం పార్క్‌కి వచ్చిన సందర్శకులతో మాట్లాడుతూ పార్కును పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని,మంచి ఆహ్లాద వాతావరణం, పచ్చదనం ఏర్పాటు చేయడం జరిగిందని,ఓపెన్ జిమ్‌సైతం ఇటీవల ప్రారంభించడం జరిగిందని,ప్రతి ఒక్కరు పార్కు ఉపయోగించుకోవాలని అన్నారు. వెంట కౌన్సిలర్ శివకేసరిబాబు,నాయకులు గిరి, వంశీబాబు,కూతురు శేఖర్,తదితరులు ఉన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో/నస్పూర్, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** తన మూడు సంవత్సరాల కష్టంలో ధరణి పోర్టల్ ఏర్పాటు చేశానని, దీంతో రాష్ట్రంలో రైతుల కష్టా తీరాయని, దళారీ వ్యవస్థ కనుమరుగైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని అన్న వాళ్లనే బంగాళాఖాతంలో కలపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మొదటగా నస్పూర్ పట్టణంలో నిర్మించిన బిఆర్‌ఎస్ జిల్లా కార్యాలాయాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల భవనాన్ని ప్రారంభించి, సర్వమత పూజలు, ప్రార్థనలలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి 1658 కోట్ల రూపాయల



వ్యవయంతో చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో దాదాపు లక్ష ఎకరాలను నీరందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం, మందమర్రి మండలంలో సుమారు 500 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, మంచిర్యాల, అంతర్గాం మధ్య గోదావరి నదిపై 164 కోట్ల రూపాయలతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులను, హాజీపూర్ మండలం గుడిపేటలో 205 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వైద్య కళాశాల భవన



పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో కేసీఆర్ మాట్లాడుతూ దళితబంధు ద్వారా దళితులు అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని, గతంలో 50 వేల మందికి అందించడం జరిగిందని, రెండవ విడతలో 1,30,000 మంది లబ్దిదారులకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణాలో దళితులకు, గిరిజనులకు, ముస్లిం, మైనార్టీ, బిసి పిల్లల కోసం ఒక వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంలో ప్రారంభించడం జరిగిందని, ఇందులో చదివే విద్యార్థులు ఆంగంలో దారాళంగా మాట్లాడే పరిస్థితిని కల్పించామన్నారు. దివ్యాంగులు పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో భూములు ధరలు భారీగా పెరిగాయన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్ర వాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లలో చేయని అభివృద్ధి, ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 50 ఏండ్లలో జరగని



అభివృద్ధిని 9 ఏండ్లలో చేసి, బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. సింగరేణి తెలంగాణ ప్రజల స్వంత ఆస్తి అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సింగరేణిని ఆగం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత సింగరేణి అద్భుత ప్రగతి సాధిస్తుందన్నారు. కారుణ్య నియామకాలతో సింగరేణి కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. సింగరేణిని విస్తరించి ఉద్యోగాల గనిగా మారుస్తామన్నారు. జిఓ నెం 76 క్రింద సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పరుచుకున్న 22 వేల మందికి పట్టాలు పంపిణీ చేశామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 2184 కోట్ల లాభాలు సాధించిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలు ప్రభుత్వరంగ సంస్థలో పాటు సింగరేణి సంస్థను ప్రైవేట్‌పరం చేయాలని కుట్రలు పన్నుతుందన్నారు. కేంద్రం కుటిల చర్యలను ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలతో విజయం పథంలో కొనుసాగుతున్న తెలంగా రాష్ట్రం దేశానికే ఆదర్శమని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో పాటు ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, పట్టణాలు, పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడంతో జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించడం జరిగిందన్నారు. వెనుకబడిన తరగుతుల కుల వృత్తుల వారికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా లబ్దిదారులకు యూనిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్,జడ్పీ ఛైర్మన్లు నల్లాల భాగ్యలక్ష్మి, కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, రేఖ నాయక్, ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర మల్లయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాయ మాటలతో కాలంవెళ్లదీస్తున్న సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపించాలి

**- ముధోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు పవార్ రామారావు పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రజలకు సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారని, సీఎంను ఇంటికి పంపించే సమయం దగ్గర పడ్డదని ముధోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం భైంసా మండలంలోని చుచుంద్, పాంగ్రి, మంజ్రి, గ్రామాల్లో పర్యటించిన గ్రామ గ్రామాన బీజేపీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా పేరుమార్చి కాలం గడుపుతున్నారే తప్పా చేసిందేమీ లేదన్నారు. ఉపాధిహామీ, రైతువేధిక నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ ఘనత అని చెప్పారు. ముధోల్ నియోజకవర్గంలో ఏం సాధించారని చెరువుల పండుగ చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి గుండెగావ్ సమస్య సంవత్సరాల తరబడి పరిష్కారం కావడం లేదంటే ఎమ్మెల్యే చేతగాని తనానికి నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క చెరువైనా నిర్మించారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలోనే ప్రాజెక్టులు చెరువులు నిర్మించబడ్డాయని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితబంధు, ఏమైందని ప్రశ్నించారు. రైతాంగానికి రుణమాఫీ చేస్తామన్న కేసీఆర్ నాలుగు సంవత్సరాలు దాటిన చేయకపోవడం ఏంటన్నారు. ఎన్నికలు సమీపించగానే ఉచిత హామీలు ఇవ్వడం కేసీఆర్‌కు అలవాటైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ బి.గంగాధర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్, ఎంపిటిసి రజాక్, మాజీ సర్పంచ్ సిద్దిరాం, ఇలేగాం సర్పంచ్ గంగిశెట్టి ముత్యం, నాయకులు హన్మాండ్లు, బాలాజీ పటేల్, బీజేపీ మండల అధ్యక్షులు భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాలు లేకుండా దశాబ్ది ఉత్సవాలు జరపడం ఏంటి

**- బీసీ కులసంఘాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన అధికారులు**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు సంక్షేమ ఉత్సవాలు జరుపుకున్న కార్యక్రమానికి బీసీ కుల సంఘాలను ఆహ్వానించకపోవడం చాలా దారుణం అని, నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్, కో కన్వీనర్లు కత్రోజ్ అశోక్‌చారి, సిరికొండ రమేష్, చందుల ఊషన్న, జింక లక్ష్మినారాయణ, కొట్టూరి కిషన్, కార్యనిర్వహక అధ్యక్షులు మర్కంటి జీవన్ తదితరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు కుల సంఘాల కోసం ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటిస్తే మరోవైపు అధికారులు కనీసం ఆ కార్యక్రమానికి కుల



సంఘాల వాళ్లను విస్మరించడం ఏంటని వారు అన్నారు. దీనికి సంబంధించిన అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అట్రాసిటి కేసు వేగవంతం చేయాలి

కడెం, ప్రభాతవార్త :



గత కొద్ది రోజుల క్రితం కడెం మండలం లక్ష్మీసాగర్ తండాకు చెందిన గిరిజన వ్యక్తి దేవేందర్ నాయక్‌ను కులం పేరుతో దూషించి, చంపుతా అని బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయాలని, ఎస్టీ, ఎస్సీలు కలిసి సంఘం నాయకులు శుక్రవారం రోజున డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు డీఎస్పీతో మాట్లాడుతూ కేసు దర్యాప్తులో భాగంగా గతంలో కడెం మండలంలో డిఎస్‌పీ విచారణలో సాక్ష్యం చెప్పిన వారిని బెదిరించి, దేవేందర్‌ను, ఇతర నాయకులను చంపుతామని బెదిరిస్తున్నందున వారికి పోలీసు రక్షణ కల్పించాలని, ఈ సందర్భంగా వారు డీఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రాములు, ప్రధాన కార్యదర్శి బేర పరమేశ్వర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజేష్ నాయక్, బాధితులు దేవేందర్ నాయక్, గంగారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధపిల్లల్ని ఆదుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త మురళీధర్‌రెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :

చిన్న వయసులోనే తల్లితండ్రులను కోల్పోయి అనాధగా మారిన చిన్నారులను టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. సారంగాపూర్ మండలం నాగపూర్ తండా గ్రామంలో రాథోడ్ రాములు మంకీబాయ్ దంపతులు అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో వీరి పిల్లలు రాథోడ్ నరసింహా, రాథోడ్ స్వాతి అనాధలుగా మారారు. వీరి పరిస్థితి చూసి గ్రామ సర్పంచ్ జాదవ్ సురేష్ మురళీధర్‌రఎడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే మానవతా హృదయంతో 50,000 రూపాయల ఆర్థికసాయం అందజేశారు. వీరికి



పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్తులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంంద్రంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యధునికి సాంకేతిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం స్కాలర్‌షిప్స్, మండల కేంద్రానికి దూరంగా ఉన్న ఆవాస ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ రవాణా చార్జీలు సైతం చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం కూడా ఉందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటా ప్రచారం



చేశారు. ఈ కార్యక్రమం యాదవనగర్‌లోని తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలలు వద్ద ప్రభుత్వ పాఠశాలలు మద్దు అని ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గాదె ప్రవీణ్‌రెడ్డి, శివపురం వీర భద్రశర్మ, కడగాయు రోహిణి తదితర విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

# బాధిత కుటుంబానికి ధర్మసమాజ్ పార్టీ కమిటి ఆర్థిక సహాయం అందజేత

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామం మహారాజుల కాలనీలో ఇటీవల అకాలమరణం చెందిన పండుగల ఈశ్వర్(19) కుటుంబాన్ని ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటి సభ్యులు పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి 6500 రూపాయల ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. డాక్టర్ విశారదన్ మహారాజ్ చెప్పినట్లుగా భారత రాజ్యాంగాన్ని జీవన విధానం గ్రంథం, అది శాసనముగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటి సభ్యులు రవీంధర్ మహారాజ్, సుధాకర్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, గ్రామస్థులు, మహిళలు, డిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



భక్తిభావనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని వెంకటాపూర్ కాలనీలో కొరిపెల్లి దేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మి నర్సింహ స్వామి 19వ ఆలయ వార్షికోత్సవానికి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో నంది, విగ్రహ ప్రతిష్టాపన, హోమం, లక్ష్మినర్సింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు నిమ్మగడ్డ సుదర్శన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్మల్ విద్యాశాఖ అధికారి ఎ.రవీంధర్‌రఎడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకుని పేద విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి సరైన సమయానికి పాఠశాలలో పుస్తకాలు, దుస్తువులు అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్‌గా రాజేంద్రప్రసాద్

రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన బండి రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఉత్తర్వుల పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గత 13 సంవత్సరాలుగా అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్లా (55) శుక్రవారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆ సమయంలో కార్యాలయ సిబ్బంది మొత్తం గంగాధర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో అబ్దుల్లా ఒక్కడే కార్యాలయంలో ఉండి విధులకు హాజరయ్యారు. అందరితో కలివిడిగా ఉండే అబ్దుల్లా గుండెపోటుకు గురై మృతి చెందడంతో తోటి ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు కార్యాలయ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జూన్ 12 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 12 నుంచి 20 వరకు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో ఉదయం, సాయంత్రం పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9గంటల నుంచరి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 4126 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 2255 మొత్తం 6381 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల కమిటీ ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణలో పాల్గొంటారని, ప్రతి సెంటర్‌లో విద్యార్థులు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. సిసి కెమరాల నిఘాలో పరీక్ష ప్రశ్నా ప్రతాలు తెరవబడుతాయని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అన్ని సెంటర్లలో మంచినీటి సౌకర్యం, నిరంతరం విద్యుత్, వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని, షెడ్యూల్ ప్రకారం పరీక్షలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

గోవిందరావుపేట, ప్రభాతవార్త :





గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం బుర్ర వేణు కుమార్తె కుమారుడు పంచ కట్టు, నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉజ్వల భవిష్యత్తులో చక్కగా రాణించాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు కొనసాగాలని దీవించారు. అదేవిధంగా కొండిరెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంటా సాయిరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్ళంటే నూరేళ్ళ పంట అని వధువరులు ఒకరినొకరు అర్థం చేసుకుని కలకాలం కాపురం ఉండాలని దీపించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ఇంత క్రింతి,గ్రామ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్ధం లింగారెడ్డి, సదా శివుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట ఈనాడు పత్రిక విలేకరి ఆకినపల్లి సంపత్ తండ్రి ఆకినపల్లి రాజేశ్వర్ రావు మృతి చెందగా మృతుని పార్థీవ దేహానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ బిల్ కలెక్టర్ మొగిలయ్య మామ పురెల్ల రాజమల్లు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, భోగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె కాలిపోయిన కుటుంబానికి బాసటగా నిలిచిన కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఊరేటి లక్ష్మణ్ పూరి గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు, బట్టలు మొత్తం కూడా కాలిపోయి ఆ కుటుంబ రోడ్డున పడింది. దీంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాలతో కాంగ్రెస్ బిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ బాసటగా నిలిచారు. 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను శుక్రవారం అందజేశారు. ప్రభుత్వం ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని, యుద్ధ ప్రాతిపదికన ఈ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్ద మనస్సుతో దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బోయిన శ్రీనివాస్, తమన కుమార్, ఉప్పుల వెంకటేష్, లైశెట్టి మహేష్, పల్లె నాగేష్ తదితరులున్నారు.

## ఛలో ఉస్మానియా గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 8 ప్రభాతవార్త :




నేడు ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్శిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న ఛలో ఉస్మానియా మహాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ నాయకులు విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ ఉన్నత విద్యార్హతలుకలిగిన కాంట్రాక్టు అధ్యాపకులు 20ఏళ్లకు పైగా అనుభవం ఉన్నప్పటికీ రెగ్యులరైజేషన్‌కు నోచుకోవడం శోచనీయమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. సదస్సులో సుప్రీం కోర్టు మాజీ జడ్జి సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, అల్లంనారాయణ, కె.శ్రీనివాస్, టి.పాపిరెడ్డి, ప్రొ.రామచంద్రం, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.సి.ఖాసీం, ప్రొ.కిషన్‌తోపాటు వివిధ యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపక జేఏసీ నాయకులు పాల్గొంటారని తెలియచేశారు. కార్యక్రమంలో డా.బైరెడ్డి నిరంజన్, డా.మామిడి లింగయ్య, డా.మాదాసి కనకయ్య, డా.వెంకట్‌గోపీనాథ్, కన్వీనర్ డా.సాదు, రాజేష్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బిజెవైఎమ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దహనం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బిజెపి కార్యకర్తల అక్రమ అరెస్టులకు నిరసనగా బిజేవైఎమ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బెల్లంపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి టౌన్ ప్రెసిడెంట్ కోడి రమేష్, బిజేవైఎమ్‌ను టౌన్ ప్రెసిడెంట్ బూపెల్లి అజయ్‌లు మాట్లాడారు. తొమ్మిదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేశారన్నారు. ఉద్యమిస్తున్న బిజేపి నేతలను అరెస్టు చేస్తూ పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు. బెల్లంపల్లిలో ఆర్టీసి బస్సు డిపో ఏర్పాటు చేస్తామని, మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి రమేష్, నాయకులు జి.రాజేష్, ఎం.డి సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బాపూజీనగర్‌కు చెందిన చిట్యాల శంకర్ అనారోగ్యంతో బాధ పడుతూ మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనను శుక్రవారం పరామర్శించారు. నిమ్స్ ఉన్నత వైద్య అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా కోరారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. శంకర్ ఆరోగ్యం పూర్తిగా త్వరలోనే కోలుకుంటుందని, అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట అంతర్గాం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ తదితరులున్నారు.

## కూడళ్ల అభివృద్ధి పనులలో వేగం పెంచండి

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



గ్రేటర్ నగరంలోని జరుగుతున్న పలు జంక్షన్ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలో ఏర్పాటు చేస్తున్న పలు జంక్షన్లను పరిశీలించి సుందరీకరంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో 8 ప్రాంతాల్లో కొనసాగుతున్న జంక్షన్ల అభివృద్ధి సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపస్థితిలో ఉన్న స్థలంలో అత్యంత సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా జంంక్షన్‌లను అభివృద్ధి చేయాలన్నారు. ఎంజిఎం జంక్షన్‌ను కమీషనర్ పరిశీలించి ఒక పక్క డాక్టర్, నర్సు, పెషెంట్ పైలాన్, మరో పక్క సఫాయి అన్నకు సలాం పైలాన్ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

# ఆడపడుచులకు పెద్దన్నగా సీఎం కేసిఆర్

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కళ్యాణలక్ష్మి , షాదిముబారక్ చెక్కులను శుక్రవారం రోజున రైతు వేదికలో ప్రత్యేక అధికారి తారామణి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపడుచులకు పెద్దన్నగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆరన ఉంటున్నారని, ప్రత్యేక అధికారి అన్నారు. కళ్యాణక్ష్మి, లక్ష్మి షాది ముబాకర్ పథకాల ద్వారా ముంజూరైన 66 మందికి సహాయం మంజూరు కావడంతో లబ్దిదారులకు అందజేశారు. తహసీల్దార్ రియాజ్అలీ మాట్లాడుతూ 2016 సంవత్సరం నుండి 2023 వరకు 1174 కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ యూనిట్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ సర్పంచ్ తఫియా పర్వీన్ పేద ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముబాకర్ లాంటిదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రజలు ఆడగకుండా ఈ పథకాలను అమలు చేయడం ఎంతో గర్వకారణం అని ఎంపిటిసి తుకారాం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ అలిత, నాయబ్ తహసీల్దార్ ముబిన్, మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, ఉప సర్పంచ్ చోట మహేష్, ఉమాజి, వార్డు సభ్యులు ఇఫాత్ హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

**బెజ్జూర్, ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండలంలోని కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్దిదారులు 111 మందికి జడ్పిటిసి పంద్రం పుష్పలత మండలంలోని సర్పంచ్లు, ఎంపిటిసిలు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం నిమిత్తం రూ. 1లక్షల116 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నది కావున ఈ పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బషరత్‌ఖాన్, సర్పంచ్లు, కొట్రంగి శారద, భీమన్న, రవి,తిరుపతి, శంకర్, శేఖర్, హన్మంతు, సంతోష్, ఎంపిటిసిలు పర్వీన్ సుల్తానా జావిద్, శ్రీనివాస్, పిఏపీఎస్ మాజీ చైర్మన్ డోకే వెంకన్న, పిఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ దందెర ఇస్తారి, మాలీ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు కొట్రంగి రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం సకారం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కవి సమ్మేళనం జయప్రదం చేయండి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి కవి సమ్మేళనంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు. ఈనెల 11న సాయంత్రం 3 గంటలకు కలెక్టరేటన ఆవరణలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కవి సమ్మేళనంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



మండలంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి డీఎస్పీ నరేందర్ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, సీఐ సైదారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల కౌన్సిలింగ్ జాబితా విడుదల

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జాతీయ ఆరోగ్య మిషన్ కింద అవుట్ సోర్సింగ్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల నియామకానికి 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాను డీఎంహెచ్ఓ కుమ్రం భీం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే కౌన్సిలింగ్‌కు అభ్యర్థులు తమ నిజ ధ్రువ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో శ్రీమంతం సంబరాలు

**జైనథ్, ప్రభాతవార్త:**



మండలంలోని కూర గ్రామంలో 1 అంగన్‌వాడీ సెంటర్‌లో శ్రీమంతం సంబరాలు జరుపుకున్నారు. పులవేణి సరోజకు శ్రీమంతం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శృతి ఆధ్వర్యంలో సరోజకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బి నర్సమ్మ, పిల్లల తల్లులు, వార్డుమెంబర్లు పాల్గొని యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రమాదశాత్తు చెరువులో పడి వృద్దుడి మృతి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు ఓ వృద్దుడు చెరువులో పడి మృతిచెందినట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామానికి చెందిన షేక్‌బాబు(60) అనే వ్యక్తి ఉదయం ఉపాధిహామీ పథకం పనులకు వెళ్లి 10 గంటల సమయంలో కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడ్డాడని, ఈతరాకపోవడంతో అక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య షేక్ అలీమా ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.






## ప్రభుత్వ ప్రైమరీ ఆర్బి ఉర్దూ స్కూల్‌లో బడిబాట కార్యక్రమం

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలో ప్రభుత్వ ప్రైమరి ఆర్బి ఉర్దూ స్కూల్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గులాం మహమ్మద్ ముస్తాఫా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బస్తీ మన బడి మొదటి దశలో ప్రభుత్వ ప్రైమరి ఆర్బి ఉర్దూ స్కూల్ ఎంపి చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలలో త్రాగునీరు, వాటర్ ట్యాంక్‌తో పాటు, ఉచిత యూనిఫాం, ఉచిత టెస్ట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అభ్యర్థన ఉజ్వల భవిష్యత్తు కోసం ఆర్బి ఉర్దూ స్కూల్‌లో తమ పిల్లలను చర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాలిదా ఖానం, గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :**

చైల్డ్ హెల్ప్‌లైన్ విబాగంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మార్చి 2026 వరకు పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి సావిత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్లు 1 పోస్ట్, సూపర్‌వైజర్‌లు 2, పోస్ట్లు, కేస్ వర్కర్స్ ఒక పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉత్సాహవంతులై , అర్హులైన వారి నుండి ఈనెల 9 నుండి 15వ తేదీలోపు దరఖాస్తు ఫక్షరంతో పాటు గెజిట్ అధికారి ధ్రువీకరించిన సర్టిఫికెట్ జిరాక్స్ కాపిలను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. మరింత సమాచారం కోసం సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు.

## జడ్పి చైర్మన్‌చే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణి

**జైనూర్, ప్రభాతవార్త :**



తెలంగాణ ఆవరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు జడ్పి చైర్మన్ పర్సన్ కోవలక్ష్మి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపిపి తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపి లక్ష్మణ యాదవ్ సంఘం మండల అధ్యక్షులు మడవి భీంరావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కుంర భగవంత్‌రావు, సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాల, నాయకులు మెస్రం అంబాజిరావు, గేడం లక్ష్మణ్, జాడి రవీందర్,మండల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలీల ఐక్యతకు సహకరించండి

### - ఎస్సై అప్పారావును కలిసిన మాలీ సంఘం నేతలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మాలీ కులస్తుల్లో కుల పెద్ద పటేల్ మహాజనుల వ్యవస్థ గ్రామాల్లో నడుస్తూ ఉందని అది పటిష్టంగా నడవాలంటే పోలీసు, రెవెన్యూ అధికారులు మా సంఘానికి సహకరించాలని మాలీ సంఘ నేతలు తలమడుగు ఎస్సై అప్పారావుని కలిసి వినతి పత్రం అందించి అభ్యర్థించారు. ఈసందర్భంగా మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే నేతృత్వంలోని మాలీ సంఘం నేతల బృందం తలమడుగు మండల కేంద్రంలో మండుగా మండల రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సంతోష్‌ని కార్యాలయంలో కలిసి మండలంలో ఉన్న కుచ్లాపూర్, లింగి, బరంపూర్ గ్రామ పెద్దల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందించి కుల పెద్దలు చేసిన సంతకాలనే పరిగణలోకి తీసుకొని కుల ధ్రువీకరణ పత్రాలు, కళ్యాణలక్ష్మీ పథకం వర్తింపజేయాలని కోరారు. ఆ తర్వాత ఎస్సై అప్పారావుని పోలీసు స్టేషన్‌లో కలిసి శాలువాతో సత్కరించి అన్ని రంగాల్లో వెనుబడిన మాలీల అభివృద్ధికి, ఐక్యతకి పోలీసు శాఖ పరంగా సహకరించాలని కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సాంబన్న శేండే, జిల్లా ఉపాధ్యక్షులు వాడగురే విజయ్, కుచ్లాపూర్ మహాజన్ రాగి విలాస్, లింగి మహాజన్ పటేల్ రాగి, గంగారాం, బరంపూర్ మహాజన్ పటేల్ బెల్లప్ప వినోద్, లాల్‌గడ మహాజన్ గురునులే అమృత్ పాల్గొన్నారు.

# ఎఫ్‌డబ్ల్యూఎఫ్ తలమడుగు మండల కన్వీనర్‌గా కొల్లూరి శంకర్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంక్షేమ నిధి (ఎఫ్‌డబ్ల్యూఎఫ్) తలమడుగు మండల కన్వీనర్‌గా కొల్లూరి శంకర్‌ని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధి ఎఫ్‌డబ్ల్యూఎఫ్ చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశించారు. ముఖ్యంగా ఈ సంక్షేమ నిధి ఉపాధ్యాయుల మధ్య ఐక్యమత్యం పరస్పర సహకారం సంఘీభావం పెంపొందించుటకు, అకాల మరణం సంభవించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకోవడానికి పెద్ద సంకల్పంతో టీఎస్‌యూటీఎఫ్ ఈ సంక్షేమ నిధి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈఅయితే ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్‌గా మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శుల అనుమతితో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, అశోక్‌లు తలమడుగు మండలానికి చెందిన ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కొల్లూరు శంకర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీనికి జిల్లా కమిటీ, మండల ఉపాధ్యాయులు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈపథకాన్ని తేవడం ఎంతో బాగుందని టీఎస్‌యూటీఎఫ్ తీసుకునే నిర్ణఆలు ప్రతి ఉపాధ్యాయుడికి ఉపయోగపడుతుందని కష్టాల్లో ఉన్న సమయంలో ఈ పథకం కన్నీళ్లు తుడిచడానికి ఉపయోగపడుతుందని మండల కన్వీనర్ కొల్లూరి శంకర్ పేర్కొన్నారు.

# మాకు క్రీడ మైదానం కావాలి

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఆటలు ఆడుకోవడానికి క్రీడామైదానం లేక క్రీడాకారులు అతులకతుల మవుతున్నారు. ఎన్నో ఆటలు ఆడుకోవాలని ఉత్సాహం ఉన్న ఆడుకోవడానికి క్రీడ మైదానం లేక ఎంతో ఇబ్బంది పడుతున్నామని సీనియర్ క్రీడాకారులు చెబుతున్నారు. క్రీడ మైదానం



లేనందు వల్ల నేషనల్ హైవే పైన వాకింగ్ వెళ్లడం జరుగుతుందని, హైవే పైన వాకింగ్ వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని క్రీడా మైదానం ఉంటే ఆ మైదానంలోనే వాకింగ్ చేసుకోవచ్చన్నారు. అంతేకుండా ఇప్పుడు ఉన్న క్రీడాకారులకే కాకుండా భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని చెప్పారు. అందువల్ల మాకు క్రీడ మైదానం కావాలని శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జాతీయ క్రీడాకారులు అనిల్, శ్యామ్, గణేష్, సీనియర్ క్రీడాకారులు ఉదయ్, యోగి, రవి, ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని కొనసాగించాలి

**బేల, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని కొనసాగించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత మూడు సంవత్సరాలుగా బేల మండల కేంద్రంలో నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా కేంద్రానికి



తరలించడం వల్ల 600 మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈవిషయంపై విద్యాశాఖ అధికారులను, కాకతీయ యూనివర్సిటీ అధికారులను కలిసి సమస్యను విన్నవించామని, కానీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదని, ఇకనైనా ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన హామీ మేరకు పరీక్ష సెంటర్‌ను కొనసాగించాలని కోరారు. ఈసమావేశంలో బీజేపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### -టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

మండలంలోఇన నర్సాపూర్ -జె గ్రామ పంచాయతీకి వెళ్లే మార్గ మధ్యలో బ్రిడ్జి సౌకర్యం లేక ప్రతి సంవత్సరం నర్సాపూర్-జె, అడగూడ, భీంగూడ, జెండాగూడ, లెండిగూడా గ్రామాల ఆదివాసీలు ఉట్నూర్ మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. ప్రతి వర్షాకాలం బ్రిడ్జి సౌకర్యం లేక రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఉందని, వెంటనే బ్రిడ్జి సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం 4 గ్రామాల ప్రజలతో సమావేశం అయి గ్రామ సమస్యలపై చర్చించారు. ఈకార్యక్రమంలో టీఏజీఎస్ మండల అధ్యక్షులు కనక మలుకు, నర్సాపూర్ గ్రామ సర్పంచ్ ఆత్రం విషంరావ్, నాలుగు గ్రామాల పటేళ్లు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# ఘనంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో బీఎస్పీ ఆదిలాబాద్ జిల్లా గడుగు మహేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి రత్నపురం రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, బూత్ అసెంబ్లీ ఇన్‌చార్జి మిషన్ జంగుబాబు, జిల్లా సెక్రెటరీ మీర్జా హరీష్, బోథ్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు సృజన్ పాటిల్, పెంటపర్తి ఆశన్న, గణేష్ మీనా తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్ హుస్సేన్ కళ్యాణ మండపం ప్రారంభం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని రుయ్యాడి గ్రామంలో రూ.45లక్షలతో నిర్మించిన హుస్సేన్ హుస్సేన్ కళ్యాణ మండపాన్ని శుక్రవారం మాజీ రాష్ట్ర డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు మొక్కలు తీర్చకోవడానికి వచ్చే ఈ గ్రామానికి షెడ్డుని గానీ కళ్యాణ మండపం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతారెడ్డి, ఆయల కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, ప్రకాష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బాలాజీ భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును సన్మానించిన మండల నాయకులు

**ఉట్నూర్,ప్రభాతవార్త:**



మండలంలోని లింగోజి తండా గ్రామ పంచాయతీ ఎక్స్‌రోడ్ గ్రామానికి మొదటిసారిగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు వచ్చారు. ఈసందర్భంగా ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, ఉట్నూర్ వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సల్లగే రవీందర్ భూపతి, ఈశ్వర్ పాల్గొన్నారు.

# అధునిక సాంకేతిక, అత్యాధునిక వాహనాలు మౌళిక సదుపాయాలతో పోలీస్ వ్యవస్థ బలోపేతం





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** అధునిక సాంకేతిక అత్యాధునిక వాహనాలు మౌళిక సదుపాయాలతో పోలీస్ వ్యవస్థ బలోపేతంకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో నాడు నేడు కార్యక్రమాన్ని వాసవి పంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను ప్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలు చేస్తు ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మహిళల కోసం షీంటీం, అభయ్ యాప్ వంటి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సమస్య ఉంటే 100 నెంబర్‌కు డయల్ చేయడంతో వెంటనే పోలీస్ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు వంటి సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు.పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదుదారుడని ఎ విధంగా కేసు వివరాలను నమోదు చేసుకోవాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌లు భయందోళనగా ఉండేవి ఇప్పుడు మాడ్రన్ పోలీస్ స్టేషన్‌లు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ట్రాఫిక్ చాలన్ విధించడంలో ఎంతటి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని అన్నారు.బ్లూ కోల్ట్ , పెట్రో కారు ద్వారా సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల జిల్ల లోని మారుముల గ్రామంలో ఏమి జరిగిన హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ అఫీస్ కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, టౌన్ సిఐ అనిల్ కుమార్, రురూల్ సిఐ ఉపేందర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసి విలేజ్ అఫీసర్ నియమకం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజా రవాణా వ్యవస్దను ప్రజలకు మరంత చేరవ చేయడానికి ఆర్టీసి విలేజ్ అఫీసర్ నియమకం చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు.విలేజి ఆఫీసర్‌లను డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్టీసి డిపోలో 34గ్రామ బస్సు అధికారులను నియమిచండం జరిగిందన్నారు. ఆర్టీసి సేవలను ప్రజలకు గ్రామలలో వివరిస్తు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. పదిహేను రోజుల ఒక్కసారి గ్రామ సర్పంచ్‌తో ప్రజలతో సాధారన సమావేశం నిర్వహించి ఆర్టీసి సేవలను వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామల కండక్టర్‌లకు బస్‌పాస్ అధికారులుగా నియమవించడం జరిగింది, దివ్యాంగులకు విద్యార్ధులకు ఇచ్చే బస్సు పాసు రాయితీల గురించి కార్గో పార్సెల్ సేవల గురించి వివరించడం జరుగుతుందని అన్నారు.గ్రామల్లో రవాణా అవసరాలు సమ్యసలు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియాజేయడం జరుగుతుందని అన్నారు. వివాహాది శుభకార్యలకు ఆర్టీసి బస్సుల చార్జీల గురించి వివరాలు తెలియాజేయడం జరుగుతుందని అన్నారు. అఫీసర్‌లకు బ్యాగ్స్‌లు, టీషర్ట్స్‌లు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎస్‌టిఐ సారయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండవర్గాల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం

**- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాల ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.శుక్రవారం పద్మనాయక పంక్షన్ హాల్‌లో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అన్ని కులాల మతాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, గిరజన బంధు, వంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వంలో అమలు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, టెక్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గుడూరి ప్రవిణ్, పడిగెల మానస, జిల్ల గంథ్రాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, గడ్డం నర్సయ్య, జడ్పి సిఈవో గౌతం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంక్షేమ చరిత్రలోనే అగ్రభాగన తెలంగాణ

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గతంలో దేశంలో ఉన్న ప్రభుత్వాలతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ చరిత్రలోనే అగ్రభాగన నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ సంక్షేమ ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమ సారథి సిఎం కెసిఆర్ పాలనలో 10 ఏళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి కల్యాణ లక్ష్మి షాదిముబారక్, ఆసరా ఫెన్షన్లు, కెటిఆర్ కిట్లు, ఆర్థిక సహాయం, ఆరోగ్య లక్ష్మి, అంబులెన్స్ సౌకర్యాలు, అమ్మఒడి, న్యూట్రిషన్ కిట్లు, ఆరోగ్య రక్షణ, విదేశాల్లో విద్యనభ్యసించేందుకు 20లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించే ఓవర్సీస్ ఎడ్యూకేషన్ స్కీం ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మినారాయణ, మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, శంకర్ నాయక్ తదితరులున్నారు.

**11వ గనిపై రామగుండం ప్రగతి దశాబ్ధి యాత్ర...**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని 11వ బొగ్గు గనిపై ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో దశాబ్ధి ప్రగతి యాత్ర కొనసాగింది. సింగరేణి కార్మికులు, టిబిజికెఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే చందర్ ఈ సందర్భంగా కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడారు. టిబిజికెఎస్ నాయకులు నాయిని శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్ రావు, దూట శేషగిరి, పుట్ట రమేష్, రాజేశం, శంకరయ్య, మోసిన్, ఫయాజ్, రామస్వామి, లింగన్న, రాజేష్, వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సాగంటి శంకర్, నాయకులు పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, గుంపుల ఓదెలు యాదవ్, నీలారపు రవి తదితరులున్నారు.



# అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** జడ్పిటిసి కందుల సంధ్యారాణి జన్మదినం సందర్భంగా అర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఫౌండేషన్



అధ్యక్షులు బూడిద హర్ష ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో కందుల సంధ్యారాణి ఎప్పుడూ ముందుంటారని, అదే స్ఫూర్తితో ఆమె జన్మదినం సందర్భంగా అన్నదానం చేపట్టామని తెలిపారు. పేదోడి ఆకలి తీర్చడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో నవీన్, రేణుకుంట్ల వెంకటేష్, నవీన్, కుమ్మరి మంజూ, అంజి, శ్రీకాంత్, మనీ తదితరులున్నారు.

# 25 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేన్, ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల డిపెండెంట్లకు 25 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం జిఎం కార్యాలయంలో జిఎం చింతల శ్రీనివాస్ ఈ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 25 మందితో నలుగురు మహిళలు, 21 మంది పురుషులున్నారని తెలిపారు. వీరికి ఆర్జీ 1



ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. నూతనంగా ఉద్యోగంలో చేరబోతున్న వారు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగు పరుచుకొని కంపెనీ పురోభివృద్ధిక పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఆర్జీ 1 సిఎంఓఎఐ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, టిబిజికెఎస్ జిఎం ఆఫీస్ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, నరేన్ చక్రవర్తి, కందగడ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఉత్తమ అధికారికి ఘన సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జివి.సత్యనారాయణకు సింగరేణి బేస్ వర్క్‌షాప్



హెచ్ఓడి ఆఫీస్ వద్ద శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రటరీ భద్రాచలం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, బిడబ్ల్యూఎస్ హెచ్ఓడి నజీర్ హాజరై ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకుతున్న జివి.సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు, అధికారులు ఐ.శ్రీనివాస్, రఘు, రవీందర్, జక్కుల దామోదర్, కాంతాల కిషన్ రెడ్డి, కెవి.రాఘవ రెడ్డి, పూర్ణాకర్, శ్రీనివాస్, వెంకటయ్య, మీనుగు మల్లయ్య, బాబు రావు, నర్సింగ రావు, బోడ అయిలయ్య, కుమార్, నాగరాజు, పోతరాజు రవి, ఆనంద్, మల్లేష , అమరేందర్ రావు, నాగేశ్వర్ రావు తదితరులున్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
## చింతగూడలో రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమం ప్రారంభం

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుకెళ్తున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ ఎమ్మెల్యే ప్రారంభించి లబ్దిదారులకు గొర్రెలను పంపిని చేశారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల ఆర్థిక పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టిందని ఇప్పటికే ఒక విడత అందజేయగా, రెండో విడత పంపిణికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర అవరతణ దశాబ్ది వేడుకల్లో భాగంగా సంక్షేమ సంభరాలను పురస్కరించుకొని గొర్రెల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. భట్టుపల్లికి 5 యూనిట్లు, వల్లకొండకు ఒక యూనిట్ మంజూరు చేయడం జరిగిందని , మిగతా గ్రామాల యాదవ సోదరులకు కూడా త్వరలోనే గొర్రెల యూనిట్లు మంజూరు చేసి పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సబ్సీడిపై గొర్రెలను పంపిణి చేస్తుందన్నారు. ప్రతీ ఒక్క లబ్దిదారులు గొర్రెలను పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత అన్ని కులాల అన్ని వర్గాల వారికి సమాన స్థాయిలో అభివృద్ధి పరుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, వైస్ ఎంపిపి స్వదేశ్ శర్మ, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపిడిఓ గౌరీ శంకర్, పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్, చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, కోయవాగు సర్పంచ్ చింతపురి లక్ష్మి, చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, మండల కోఆప్ష సభ్యులు మహబూబ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి హరీష్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతగూడ ప్రాధానోపాధ్యాయులు కె. లక్ష్మినారాయణ, వీఏలు శైలేందర్, రాజ్‌కుమార్, గోపాల మిత్ర డేటి రమేష్, యాదవ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమమే ప్రభుత్వ ధ్యేయం

**... సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**
**... కాగజ్‌నగర్ మండలంలోని 230 కళ్యాణలక్ష్మి, షాదిముబార్ చెక్కుల పంపిణి**
**... బీసి కార్పొరేషన్ కుల వృత్తుల సబ్సిడి రుణాల పంపిణి**

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరైయ్యారై కాగజ్‌నగర్ మండలంలోని 230 మంది కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. అదే విధంగా బీసి కార్పొరేషన్ కుల వృత్తి సబ్సీడి రుణాల చెక్కులు, ఎస్సి డెవలప్‌మెంట్ కులాంతర వివాహ ప్రోత్సాకం బాండ్‌లు, క్రిస్టియన్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ నుండి మంజూరైన సబ్సీడి కారు లోన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పాటు పడుతున్నారని, పుట్టిన బిడ్డ నుండి పండు ముసలి దాకా ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తు దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి కేసిఆర్‌గా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, డీఆర్‌డిఓ,



స్పెషల్ ఆఫీసర్ సురేందర్, ఏటీడీఓ ఖమర్ హుస్సేన్, కాగజ్‌నగర్ తహసీల్దార్ మునావర్ షరీఫ్, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ సుబాన్, ఎంపిపి చీపరిశెట్టి శంకర్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఆర్ఎల్‌సి గుల్బం శ్రీధర్, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠ శాల బాయ్స్ 2 ప్రిన్సిపల్ జబ్బార్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, జడ్పి టిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, అధి కారులు, నాయ కులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**... ఏడీఏ మనోహర్**

**... విత్తనాల, ఎరువుల దుకాణాల తనిఖీ**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ మనోహర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు విత్తన, ఎరువు దుకాణాలను తనిఖీ చేశారు. పలు కంపెనీ విత్తనాల నమూనా ప్యాకెట్లను సేకరించి మెలక శాతం తెలుసు



కునేందుకు సీడ్ టెస్టింగ్ ల్యాబ్ హైదరా బాద్‌కి పంపించనున్నట్లు ఆయన తెలిపారు. షాపుల్లో అందుబాటులో ఉన్న పత్తి, మొక్కజొన్న, వరి, ఇతర పంటల వత్తనాల ప్యాకెట్ల, పురుగు మందులను పరిశీలించారు. పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించి రికార్డులు, విత్తనాల విక్రయాల అనుమతులు, కంపెని గుర్తింపును అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవ్దని, లైసెన్స్ గల షాపుల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మేలైన విత్తనాలు కొనుగోలు చేసి బిల్లు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి నాణ్యతలేని విత్తనాలు విక్రయిస్తే డీలర్లపై చట్టప్రకారం చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయాధికారి రామకృష్ణను సంప్రదించాలని కోరారు. ప్రతీ డీలర్ పిసి మరియు ఇన్వాయిస్ తప్పకుండా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు
# పరిష్కరించాలని వినతి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్మల్ విద్యాశాఖ అధికారి ఎ.రవీంధర్‌రఎడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకుని పేద విద్యార్థులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి సరైన సమయానికి పాఠశాలలో పుస్తకాలు, దుస్తువులు అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## కుటుంబ బారాన్ని మోస్తున్న
# పది సంవత్సరాల చిన్నారి

*బోథ్, ప్రభాతవార్త:*



మండలంలోని గుర్రాలతండా గ్రామానికి చెందని మల్లారి సింగ్ అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యాడు. అతని పెద్ద కూతురు మతిస్థిమితం కోల్పోయి ఉండగా చిన్న కూతురు 10 సంవత్సరాల వయస్సు గల చిన్నారి గంగ్రోతి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ బిచ్చమెత్తి అన్నం అడిగి తన తండ్రి వాళ్ల అక్క కడుపు నింపుతున్న అభం శుభం తెలియని చిన్నారి తన భుజాలపై కుటుంబ భారాన్ని మోస్తుంది. ఈవిషయం పలు పత్రికలు, సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని చలించిపోయి తమ వంతు సహాయాన్ని ఆ కుటుంబానికి అందిస్తున్నారు. ఈవిషయం తెలిసిన తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల శ్రీనివాస్ తన వంతు సహాయంగా రూ.20వేలు ఇతరుల ద్వారా రూ.50వేలు మొత్తం కలిపి రూ.70వేలు వారు ఉండడానికి గృహ నిర్మాణం కోసం విరాళం సేకరించి తన వంతు బాధ్యతగా ముందుకు వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీరితో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ సభ్యులు ఉన్నారు.

# నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 23.75 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద 50 పడకలతో ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటుచేసి రోగులకు అత్యవసర అత్యాధునిక వైద్యాన్ని అందించేవిధంగా ఈ నిధులను కేటాయించడం జరిగింది. 50 పడకల క్రిటికల్ కేర్‌బ్లాక్‌లో అవసరమైన పరికరాలను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని ఉంచడం జరుగుతుంది. నిర్మల్ జిల్లా ప్రజలకు అడగకముందే ప్రధాని నరేంద్రమోడీ కోట్ల రూపాయలు నిర్మల్ జిల్లా ప్రజలకు కేటాయించినందుకు జిల్లా ప్రజల తరపున నరేంద్రమోడీకి జిల్లా బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్నికల స్ట్రాంగ్‌రూమ్‌ను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఈవీఎం గోదాం వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటుచేయడం జరిగిందని, అక్కడి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

